క్లుప్తంగా

నేడు నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్‌లో ఇళ్ల తోపాటు ఇంటి స్థలాలు కోల్పోయిన 234 మంది చర్లగూడెం గ్రామస్తులకు పరిహారం చెక్కులను సోమవారం మండల కేంద్రంలోని విజయగార్డెన్‌లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

31వ రోజుకు చేరిన రిలే దీక్షలు



రిలే దీక్ష చేస్తున్న గ్రామస్తులు

మునుగోడు : మండంలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపడుతున్న రిలే దీక్షలు ఆదివారం 31వ రోజుకు చేరుకుంది. దీక్షలకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, నల్లగొండ మాజీ కౌన్సిలర్ నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, మునుగోడు మండల అధ్యక్షుడు సురిగి నరసింహ, పాల్వాయి చెన్నారెడ్డి, కుంభం చిన్నారెడ్డి, మందుల సైదులు, మేక ప్రదీప్‌రెడ్డి, బొమ్మగోని అనిల్, నక్క వెంకన్న, కందుల సూర్యప్రకాశ్, మునుకుంట్ల పరమేష్, భూపాల్, సింగినేని శ్యామ్, శ్రీను, స్వామి, జాల చందు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే గాదరి కిశోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి'

మర్రిగూడ : ఎమ్మార్పీఎస్ నాయకులను అవమానపరిచేలా మాట్లాడిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఎమ్మార్పీఎస్ నాయకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమిరె స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్ జిల్లా తిరుమలేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ స్పందించిన ఎమ్మెల్యే కిశోర్‌ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గ్యార శ్రీనివాస్, జీడిమెట్ల రవీందర్, బుషిపాక రణవీర్, జీడిమెట్ల రమేష్, వడ్డె రంజిత్, గ్యార హరికృష్ణ, దుబ్బ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద భక్తుల పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమ పూజ, అర్చనలు నిర్వహించారు. మహిళా భక్తులు చీర, సారె, ఒడి బియ్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీటీసీలు

చిట్యాల : మండలంలోని సుంకెనెపల్లి గ్రామ ఎంపీటీసీ మర్రి వెంకటేశం(55) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు చిట్యాల మండలంలోని ఎంపీటీసీలు యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు మోసీన్, ఎంపీటీసీలు వడ్డెపల్లి లక్ష్మయ్య, దేవరపల్లి సత్తిరెడ్డి, గొలనుగొండ దశరథ, సర్పంచ్ కక్కిరేణి బోందయ్య, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశం, రాంరెడ్డి, రమణారెడ్డి, స్వామి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పైన ఉన్న పాత గ్రామపంచాయతీ భవన ప్రాంగణంలో నిర్మిస్తున్న మున్సిపల్ సమావేశ మందిర పనులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయితే కౌన్సిల్ సమావేశాలకు ఇబ్బందులు తొలిగిపోతాయన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, నాయకులు పరమేష్, నర్సింహ, శివగోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు గ్రీన్ సిగ్నల్

- చండూరులో రూ.30 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు
- ఇప్పటికే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు
- సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీలు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం
- మారనున్న చండూరు రూపురేఖలు



రోడ్డు కొలతలు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది



చండూరు చౌరస్తా

చండూరు : చండూరు మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో పట్టణంలో విస్తరణ పనులు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు పురపాలక సిబ్బంది కొలతలు కూడా వేశారు. రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల చొప్పున మొత్తం వంద మీటర్ల వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది. రోడ్డు విస్తరణ పనులకు స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు చొరవ చూపారు. పనులు పూర్తయితే ఇక చండూరు రూపురేఖలు మారి అందమైన పట్టణంగా కనిపించబోతుంది.

రూ.30 కోట్లు.. 2.5 కిలో మీటర్లు..

చండూరు పట్టణంలో రూ.30 కోట్ల నిధులతో 2.5 కిలోమీటర్ల మేరకు సీసీ రోడ్డు నిర్మించనున్నారు. నల్లగొండ రోడ్డు పెట్రోల్ బంక్ నుంచి అంగడిపేట పెట్రోల్ బంక్ వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టబోతున్నారు. ఈ పనులకు కావాల్సిన నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఈ నెల 30 వరకు టెండర్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో రోడ్డు పనులు మొదలుకానున్నాయి. ముందుగా రోడ్డు మధ్య నుంచి ఇరు వైపులా 50 ఫీట్ల వరకు నిర్మాణాలు, చెట్లు, ఇంకా ఏమైనా అడ్డంకులు ఉన్నట్లయితే తొలగించనున్నారు. మునుగోడు బైపాస్ వరకు బీటీ రోడ్డు వేయనున్నారు.

సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీ...

చండూరు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా 2.5 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, ఇరువైపులా డ్రెయినేజీ, మధ్యలో పూల మొక్కలు, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయనున్నారు.

పట్టణ ప్రజలు సహకరించాలి



చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టబోతున్నాం. ఈ నెల 30వ తేదీ వరకు టెండర్ ప్రక్రియ కొనసాగుతుంది. ఆ తర్వాత పాలనాపరమైన పనులు ముగించుకుని, జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో పనులు ప్రారంభించ బోతున్నాం. పనులు సక్రమంగా జరిగేందుకు పట్టణ ప్రజలు సహకరించాలి.

–నాగప్రసాద్ మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ ఏఈ

రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

సీఎం సహకారంతోనే అభివృద్ధి పనులు పూర్తి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతోనే నకిరేకల్ నియోజకవర్గానికి సాగు నీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్ర ప్రాజెక్టుతోపాటు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలోని ఏడో వార్డులో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ట్రయల్ రన్ పూర్తయ్యిందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బోందయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, బొర్రారెడ్డి, శేఖర్, నర్సింహ, ఎల్లయ్య, ప్రవీణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మున్సిపాలిటీలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ బీజేపీ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఏడో వార్డులో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేయిజీ నిర్మాణాలు చేపట్టాలని, అంగన్‌వాడీ భవనం నిర్మించాలని, స్త్రీశక్తి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, భాగ్యనగర్ వెంచర్‌లో పదిశాతం భూమిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోళ్ళ స్వామి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జిట్ట కృష్ణ, పాల రవివర్మ, కుక్కల నాగరాజు, సుంచు శ్రీను, పాల శివకుమార్, మంద వంశీ, రాహుల్ పాల్గొన్నారు.

బాల భవన్‌లో అన్నదానం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని బాల భవన్ అనాథాశ్రమంలో ఇండిపెండెంట్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు దర్శనం ఉదయ్‌కుమార్, రాజు, సాయి, నరేష్, గణేశ్, అశోక్ పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతూ వీఓఏల నిరసన



చండూరులో కబడ్డీ ఆడుతున్న వీఓఏలు

చండూరు : సమస్యల పరిష్కారం కోసం చండూరు మండలంలోని వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 35వ రోజు చేరుకుంది, ఆదివారం వీఓఏలు కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు. వీఓఏల సమ్మె శిబిరానికి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి, వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు పడసబోయిన యాదగిరి, సరికొండ లింగయ్య, దొంతగోని శశికళ, సుగుణ, మిట్టపల్లి అరుణ, మాదగోని అరుణ, లెంకల రాణి, విజయలక్ష్మి, జ్యోతి, అమత, సులోచన, నారపాక నిర్మల, జక్కలి యాదమ్మ, గుడిసె కవిత, పుష్పకుమారి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల నిర్వహణకు ఎంపీ విరాళం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న శ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ–మారమ్మ కల్యాణ మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ నిర్వహణ కమిటీ సభ్యులు ఆదివారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు లక్ష రూపాయల విరాళాన్ని ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులకు ఎంపీ అందజేశారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, ఉత్సవ కమిటీ సభ్యులు రత్నం నర్సింహ, దుబ్బ కుమారస్వామి, బొడిగె రవీందర్, అన్నెబోయిన వెంకటేశం, బుస్సు వరప్రసాద్, బుస్సు శ్రీకాంత్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన



దెబ్బతిన్న ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్

మర్రిగూడ : మండల వ్యాప్తంగా శనివారం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న ఇళ్లతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈదురు గాలుల ధాటికి ఇందుర్తిలో ధ్వంసమైన ఇళ్లను పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. ఆయన వెంట డీటీ జూటూరు తారక రామన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్నరవి, ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్ తదితరులు ఉన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి



నల్లగొండలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నకిరేకల్: నివాళులర్పిస్తున్న నాయకులు



చండూరు : రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



మునుగోడు : నివాళులర్పిస్తున్న నాయకులు



కట్టంగూర్‌లో..



కేతేపల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ : రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట పలువురు కార్యకర్తలు ఉన్నారు.

నకిరేకల్ : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ సెంటర్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, పీసీసీ ఉపాధ్యక్షుడు డా.చెరుకు సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్‌రెడ్డి, బడుగుల చంద్రశేఖర్, ముక్కాముల శేఖర్, బొప్పని యాదగిరి, కకికరేణి సైదులు, బొజ్జ శ్రీను, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి నిర్వహించారు. బీరోలు ఉపేందర్, ఎండీ యూసుఫ్, చెనగోని రాజశేఖర్, వంటిపాక సతీష్, నర్సింగ్ మహేష్, పందిరి సతీష్, వంటిపాక నక్షత్ తదితరులు ఉన్నారు.

కేతేపల్లి : భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఆదివారం కేతేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఎండీ.యూసుఫ్‌జానీ, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, కోట పుల్లయ్య, బయ్య ముత్తయ్య, గుండు వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

చండూరు : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు చండూరు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కట్టంగూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి వీరస్వామి, కాపుగొంటి గోపి, ఐతగోని మల్లికార్జున్, పాడిచేటి సైదులు, కానుగు స్వామి, కాపుగొంటి నరేష్, మధు, శేఖర్, అంజయ్య, నర్సింహ, రాజు, వెంకన్న, నాగేష్, సందీప్ ఉన్నారు.

మునుగోడు : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు సురిగి నరసింహగౌడ్, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, సైదులు, యాస రవి, దినేష్, వెంకన్న, బొమ్మగోని అనిల్ గౌడ్, సూర్యప్రకాశ్‌గౌడ్, చందు, మేక ప్రదీప్, మందుల సైదులు, నక్క వెంకన్న, కొండస్వామి, చెన్నారెడ్డి, నరసింహ, పరమేష్, వెంకటయ్య, శ్రీను, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీమండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, జగన్మోహన్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు పానుగోటి విజయరామారావు, అనిల్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సిరిపంగి శ్రీనివాస్, శ్రీనునాయక్, ఆంజనేయులు, రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

- వ్యవసాయ పనులు లేకపోవడంతో భారీగా హాజరవుతున్న కూలీలు
- ప్రతిగ్రామంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



శాబ్దుల్లాపురం గ్రామంలో కాలువలో చెట్లను తొలగిస్తున్న ఉపాధి హామీ కూలీలు



రాంచంద్రపురంలో ఫాంపాండ్ పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు




యడవల్లి గ్రామంలో ఫిష్‌పాండ్ పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

కనగల్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కనగల్ మండలంలో ముమ్మరంగా కొసాగుతున్నాయి. జాబ్ కార్డులు ఉన్న కూలీలకు ఉపాధి హామీ పనులపై అధికారులు అవగాహన కల్పించడంతో యువకులు అధిక సంఖ్యలో పనులకు వస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ పనులు లేకపోవడంతో కూలీలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులు చేపట్టడానికి ఆసక్తి చూపుతున్నారు.

31 గ్రామ పంచాయతీల్లో పనులు

కనగల్ మండల పరిధిలో 12411వేల జాబ్ కార్డులు ఉండగా ఇందులో 27810 మంది కూలీలు ఉన్నారు. ప్రస్తుతం యాక్టివ్‌లో 8917 జాబ్‌కార్డులకు గాను 16782 మంది కూలీలు పనులు చేస్తున్నారు. మండలంలో 31 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామంలో 200 నుంచి 500 మంది కూలీలు పనులకు వెళుతున్నారు. ఆయా గ్రామాల్లో కూలీలు ఫిష్ పాండ్, ఫాంపాడ్, ముళ్ల పొదల తొలగింపు, పొలాల చదును, చెరువులు, కుంటల పూడికతీత, పంట కాల్వల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించడం, వ్యవసాయ బావుల్లో పూడికతీత పనులు, పంట పొలాలు, ఆవాస గ్రామాలకు మట్టి రోడ్ల నిర్మాణం వంటి పనులు నిర్వహిస్తున్నారు. రోజుకు రూ.150 నుంచి రూ.272 వరకు వేతనం వస్తోందని కూలీలు పేర్కొంటున్నారు.


సద్వినియోగం చేసుకోవాలి



ఉపాధి హామీ పనులపై మండలంలోని అన్ని గ్రామాల కూలీలకు ఇప్పటికే అవగాహన కల్పించాం. గ్రామాల్లో దాదాపు యాసంగి పనులు పూర్తయ్యాయి. జాబ్‌కార్డులు ఉన్నవారు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి.

–డి సోమసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ, కనగల్


కుటుంబానికి ఆసరా



గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులతో కుటుంబానికి ఎంతో ఆసరాగా ఉంటుంది. గ్రామంలో జాబ్‌కార్డులు ఉన్న కూలీలందరం పనులకు వెళ్తున్నాం. ప్రతి రోజు ఉపాధి దొరుకుతోంది. వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నా.

–నక్క సైదమ్మ, శాబ్దుల్లాపురం

ప్రతి రోజూ పని దొరుకుతోంది



గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తున్నా. ఈ పనుల వల్ల రైతులకు కూలీలకు లబ్ధి చేకూరుతుంది. ప్రతిరోజూ ఉపాధి హామీ పని దొరుకుతోంది.

–యర్రోల్ల మహేందర్, రేగట్టె

ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న క్రిస్టియన్లు

రామగిరి(నల్లగొండ) : తెలంగాణ క్రిస్టియన్ అండ్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సోలోమన్‌రాజ్‌కు నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామ ఫెలోషిప్ తెలుగు బాప్టిస్టు సంఘం సభ్యులు కోరారు. ఆదివారం మామిడాల గ్రామంలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి సామ్సన్, పాస్టర్లు, క్రిస్టియన్లు లాజర్, జాన్, బొల్లెద్దు నాగరాణి అంబేద్కర్, గోనె కరుణాకర్, గోనె శ్యాంసుందర్, గోనె శ్రీకాంత్, రాయి జానకమ్మ, మానస, చందన, రాణి, గోనె ఝాన్సీ, గోనె వరమ్మ, గోనె కాంతమ్మ, గోనె శ్రావణి, గోనె చిన్న చెన్నయ్య తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి

నల్లగొండ టూటౌన్ : కరాటే పోటీల్లో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్ అన్నారు. నల్లగొండ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ ఆదివారం పట్టణంలోని ప్రకాశం బజారులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని తమ సత్తా చాటి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. 120 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో కలర్ బెల్ట్ ప్రమోషన్ పొందారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండీ. యూనుస్ కమాల్, అంబటి ప్రణీత్, నసీరుద్దీన్ పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

కనగల్ : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఈ నెల 23న నార్కట్‌పల్లి మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నట్లు కనగల్ మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించే స్థలాన్ని ఆదివారం ఆయన సందర్శించి విలేకరులతో మాట్లాడారు. కనగల్ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, మండల యువజన అధ్యక్షుడు కూసుకుంట్ల రాజారెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోలి జగాల్‌రెడ్డి, పోషమళ్ల లింగయ్య, చేదేటి వెంకట్‌రెడ్డి, సత్తయ్యలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గట్టుప్పలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



కట్టంగూర్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన 2002–03 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కట్టంగూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి, మెమెంటోలు అందజేసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి సాగర్, రాములు, కానుగు లింగయ్య, పటేల్ నర్సిరెడ్డి, ప్రకాశ్, శాలి, పద్మ, కళావతి, పూర్వ విద్యార్థులు కంచర్ల హరీశ్, గుండు హరిబాబు, కొంపెల్లి శ్రీను, నెరమెట్ల అరవింద్, వస్తుప్పల హనుమయ్య, గంజి ఆంజనేయులు, పోగుల రాజు, నాగరాజు, సైదులు, రాజశేఖర్, అంజత్, మస్రూర్, రాజేశ్వరి, ధనమ్మ, నాగమణి, కళ్యాణి, రేఖ, సునిత, మేడి లత, దొంతం సునిత ఉన్నారు.

చండూరు : గట్టుప్పల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1984–85 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి అశోక్, రమణ, రమేష్, వెంకటేశ్, బండారు చంద్రయ్య, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.